మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 245
పేజీలు : 3

ఆదివారం 05.04.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



**డిజిటల్ మీడియా మిత్రులకు ఆహ్వానం**

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన డిజిటల్ మీడియా ఇతిక్స్ కోడ్ 2021 అమలు కోసం, మన ఆత్మ గౌరవం కోసం, జర్నలిస్టులుగా గుర్తింపు కోసం, ఖమ్మం గడ్డ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేద్దాం

సమిష్టిగా చర్చించి కార్యక్రమం రూపొందిద్దాం

ఇట్లు
టీ-మీడియా కుటుంబం
తెలుగు డిజిటల్
సెల్ : 8919710365


# కేరళ మైనార్టీలు ఎటువైపు..?








- జనాభాలో 45 శాతం ముస్లింలు, క్రైస్తవులే
- ఎల్‌డీఎఫ్,యూడీఎఫ్ ఫైట్- వారి చుట్టూనే

**టి మీడియా,ఏప్రిల్ 4, ఢిల్లీ బ్యూరో :** ఇప్పుడు కేరళలోని అన్ని రాజకీయ పార్టీల ఫోకస్ మైనార్టీ వర్గాలపైనే ఉంది. ఎందుకంటే ఎన్నికల ఫలితాలను డిసైడ్ చేయడంలో ఆ వర్గాలదే అత్యంత కీలక పాత్ర. కేరళ జనాభాలో దాదాపు 27 శాతం మంది ముస్లింలు, దాదాపు 18 శాతం మంది క్రైస్తవులు ఉన్నారు. అంటే ఈ రెండు మైనార్టీ వర్గాల జనాభానే 45 శాతం దాకా ఉంది. అందుకే వీరిని ప్రసన్నం చేసుకునే పార్టీలకే ఎన్నికల్లో గెలుపు అవకాశాలు పెరుగుతాయి. ముస్లిం, క్రైస్తవ వర్గాల ఓట్ల కోసం అధికార సీపీఎం సారథ్యంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) విపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్ ) హోరాహోరీగా తలపడుతున్నాయి. యూడీఎఫ్ కూటమిలో కాంగ్రెస్ తర్వాత రెండో అతిపెద్ద పార్టీగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఉంది. ఇంతకీ ఈ రెండు కూటముల్లో కేరళ మైనార్టీలు ఎటువైపు నిలుస్తారు ? యూడీఎఫ్ వైపు మొగ్గు చూపుతారా? వామపక్ష ఎల్‌డీఎఫ్‌ను ఆదరిస్తారా? ఈ కథనంలో తెలుసుకుందాం.

### ముస్లిం ఓటర్లు - ప్రధాన జిల్లాలు

కేరళలోని మలప్పురం, కోజికోడ్, కాసరగోడ్, కన్నూర్, వయనాడ్ వంటి ఉత్తర కేరళ జిల్లాల్లో ముస్లిం ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కేరళకు చెందిన సుమారు 25 లక్షల మంది ముస్లిం ఓటర్లు గల్ఫ్ దేశాలలో ఉపాధి పొందుతున్నారు. వీరి ఓట్లు కూడా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. యూడీఎఫ్ కూటమిలోని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీకి మలప్పురం, కోజికోడ్, వయనాడ్, కన్నూర్, కాసరగోడ్ జిల్లాల్లోని ముస్లిం జనాభాలో గణనీయమైన పట్టు ఉంది. ఉత్తర కేరళలోని మలప్పురం జిల్లా ఈ పార్టీకి కంచుకోట లాంటిది. ఈ పార్టీ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 25 స్థానాల్లో పోటీ చేసి 15 స్థానాలను, 2016లో 18 స్థానాలను గెలుచుకుంది. సాంప్రదాయకంగా ముస్లిం ఓటర్లు కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్‌కు మద్దతుగా ఉండేవారు. అయితే, ఇటీవలె జరిగిన లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ కూడా వీరి మద్దతును గణనీయంగా పొందగలిగింది.

### క్రైస్తవ ఓటర్లు - ప్రధాన జిల్లాలు

కేరళలోని కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకుళం, పతనంతిట్ట జిల్లాల్లో క్రైస్తవ ఓటర్లు పెద్దసంఖ్యలో ఉన్నారు. ఈ జిల్లాల్లో క్రైస్తవ సమాజం ముఖ్యంగా సీరో–మలబార్, ఇతర సంప్రదాయ చర్చిల పరిధిలో ఉంటుంది. ఎర్నాకుళం అనేది జాకోబైట్ చర్చిలకు బలమైన కేంద్రం. పతనంతిట్ట, తిరువనంతపురం (నేయ్యట్టింకర తాలూకా) జిల్లాల్లోనూ గణనీయమైన సంఖ్యలో చర్చి ఆఫ్ సౌత్ ఇండియా, ఇతర ప్రొటెస్టంట్ క్రైస్తవులు ఉన్నారు. కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకుళం, త్రిసూర్ జిల్లాల్లో సగటున 36 శాతానికిపైగా క్రైస్తవ జనాభాతో ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించే కీలక పాత్రను పోషిస్తాయి.

### 2011లో చివరిసారిగా యూడీఎఫ్ గెలుపు

కేరళలో చివరిసారిగా 2011 ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి గెలిచింది. అయితే అతిస్వల్పంగా 7 అసెంబ్లీ సీట్ల తేడాతో ఆ విజయం లభించింది. రెండో స్థానంలో ఎల్‌డీఎఫ్ కూటమి నిలిచింది. ఇక 2016 నుంచి కేరళలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ కూటమి విజయం సాధించింది. పినరయి విజయన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వరుసగా మూడోసారి ఎన్నికల్లో గెలవాలనే పట్టుదలతో ఎల్‌డీఎఫ్ కూటమి ఉండగా, కనీసం ఈసారైనా విజయాన్ని సాధించాలనే సంకల్పంతో యూడీఎఫ్ కూటమి ఉంది. ఈ రెండు కూటములకు ధీటైన పోటీని ఇవ్వాలని బీజేపీ యత్నిస్తోంది.

### 2005 - 2010 : కాంగ్రెస్‌లో కుదుపులు

యూడీఎఫ్ కూటమి కేరళలో అధికారానికి దూరం కావడానికి చాలానే కారణాలు ఉన్నాయి. ఇందుకు బీజాలు 2005లోనే పడ్డాయి. కాంగ్రెస్ సీనియర్ నేత కే కరుణాకరన్ ఆ ఏడాది తన వర్గం నేతలతో కలిసి పార్టీ నుంచి వైదొలిగారు. నేషనల్ కాంగ్రెస్ (ఇందిర) పేరుతో కొత్త పార్టీని ఆయన పెట్టుకున్నారు. తదుపరి కాలంలో ఈ పార్టీ పేరును డెమొక్రటిక్ ఇందిరా కాంగ్రెస్ (కరుణాకరన్)గా మార్చారు. తొలుత ఈ పార్టీ వామపక్ష ఎల్‌డీఎఫ్ కూటమితో చేతులు కలిపింది. 2008లో కరుణాకరన్ తన కుమారుడు కె. మురళీధరన్‌తో కలిసి తిరిగి మాతృసంస్థ అయిన భారత జాతీయ కాంగ్రెస్‌లోనే చేరారు. ప్రస్తుతం కరుణాకరన్ కుటుంబ సభ్యులలో కె. మురళీధరన్ కాంగ్రెస్ పార్టీలో ఉండగా, ఆయన కుమార్తె పద్మజా వేణుగోపాల్ ఇటీవలే (మార్చి 2024లో) భారతీయ జనతా పార్టీ (దీజీపీ)లో చేరారు. కె. కరుణాకరన్ 2010 డిసెంబర్ 23న మరణించారు.

### ఇప్పటికీ హస్తం పార్టీలో గ్రూప్స్

2005 నుంచి 2010 మధ్య కాలంలో కాంగ్రెస్‌లో ఏర్పడిన ఈ చీలికల పర్యవసానంగా 2011 ఎన్నికల్లో యూడీఎఫ్ కూటమి భారీ మెజారిటీని సాధించలేకపోయింది. కేరళ కాంగ్రెస్‌లో ఇప్పటికీ సైలెంట్‌గా వర్గ రాజకీయాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం పార్టీలో ప్రధానంగా 2 వర్గాలు ఉన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ విపక్ష నేత వీడీ సతీశన్, లోక్‌సభ ఎంపీ కేసీ వేణుగోపాల్‌లతో ఒక వర్గం ఉంది. పార్టీ ప్రచార కమిటీ ఛైర్మన్ రమేశ్ చెన్నితల సారథ్యంలో మరో వర్గం ఉంది. ఈసారి కాంగ్రెస్‌లో అసెంబ్లీ సీట్ల పంపకాల విషయంలోనూ ఈ రెండు వర్గాలు పోటీపడినట్లు తెలుస్తోంది.

### భారత్ ధర్మ జనసేన - బీజేపీ జట్టు

2011 అసెంబ్లీ ఎన్నికల్లో యూడీఎఫ్ కూటమిలోని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్‌కు 20 సీట్లు వచ్చాయి. దీంతో నాటి ప్రభుత్వంలో ఆ పార్టీకి 5 మంత్రి పదవులు దక్కాయి. ఐయూఎంఎల్ ఎమ్మెల్యేకు విద్యా శాఖ లభించింది. అప్పట్లో రాష్ట్ర విద్యాశాఖ పక్షపాతం చూపుతోందనే ఆరోపణలతో నాయర్ సర్వీస్ సొసైటీ (ఎన్ఎస్ఎస్), శ్రీ నారాయణ ధర్మ పరిపాలన (ఎస్ఎన్‌డీపీ) యోగం వంటి హిందూ సామాజిక సంస్థల నుంచి విమర్శలు వచ్చాయి. మలప్పురంలోని 33 ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలను ఎయిడెడ్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడానికి 2013లో రాష్ట్ర విద్యాశాఖ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీచేయడం వివాదానికి దారితీసింది. ఈ నిర్ణయాన్ని తదుపరిగా కోర్టు నిలుపుదల చేసింది. ఈనేపథ్యంలో కాంగ్రెస్‌లోని నేతల్లో చీలిక ఏర్పడింది. నాడు ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత ఊమెన్ చాందీ నాయర్ సర్వీస్ సొసైటీని, ఈజావా వర్గం మద్దతు ఉన్న ఎస్ఎన్‌డీపీని తిరిగి తన శిబిరంలోకి ఆహ్వానించారు. ఆ ఎస్ఎన్‌డీపీ సంస్థే అనూహ్యంగా 2015 డిసెంబరులో భారత్ ధర్మ జనసేన పార్టీని స్థాపించింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకుంది. 20కిపైగా సీట్లను బీజేపీ కేటాయించింది.

### త్రిముఖ పోరు : ఫలితంపై సస్పెన్స్

ఈవిధంగా ఓ వైపు ముస్లిం, క్రైస్తవ వర్గాలకు చేరువ అయ్యేందుకు ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములు ప్రయత్నాలు చేస్తున్నాయి. మరోవైపు హిందుత్వ నినాదంతో పనిచేస్తున్న సంస్థలు, చిన్నచిన్న పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తోంది. దీంతో ఈసారి కేరళ పోల్స్‌లో త్రిముఖ పోరు జరుగుతోంది. ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో యూడీఎఫ్‌కు అనుకూలంగా మైనార్టీలు ఓట్లు వేశారు. ఆ కూటమి మెరుగైన ఫలితాలను సాధించింది. అయితే అదే ట్రెండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కొనసాగుతుందని కచ్చితంగా చెప్పలేం. ఎందుకంటే ఈ ఎన్నికల్లో ప్రజలు రాష్ట్రం మొత్తాన్ని ఒక యూనిట్‌గా పరిశీలించి ఓట్లు వేస్తారు.

## ఎస్ఎల్‌బీసీ పనుల వేగవంతంపై...

# ప్రభుత్వం ఫోకస్

- తవ్వకాల కోసం విదేశాల నుంచి ప్రత్యేక పరికరాలు

**టీ మీడియా, ఏప్రిల్ 4, హైదరాబాద్ బ్యూరో :**

ఎస్ఎల్‌బీసీ పనులను వేగవంతం చేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రోజుకు పది నుంచి 14 మీటర్ల సొరంగం తవ్వేలా పనులు సాగాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. అవసరమైన మరికొన్ని ప్రత్యేక పరికరాలను విదేశాల నుంచి త్వరగా తెప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తరచూ ఆరా తీస్తుండగా, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేస్తారని చెబుతున్నారు.గత ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ప్రమాదంతో ఎస్?ఎల్?బీసీ సొరంగంలో నిలిచిపోయిన పనులు తిరిగి ఈ ఏడాది ప్రారంభమయ్యాయి. అప్పటి వరకు టీబీఎం యంత్రంతో సొరంగం పనులు చేయగా, ప్రమాదంలో యంత్రం దెబ్బ తినడంతో ఆ విధానానికి స్వస్తి పలికారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డీబీఎం విధానంలో పనులు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఫాల్ట్ షియర్ జోన్లను నిర్ధారించేందుకు జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ (ఎన్?జీఆర్?ఐ) ఆధ్వర్యంలో హెలీ బోర్న్ సర్వే నిర్వహించారు.



### కాస్త వెనక్కి వెళ్లి - అక్కడి నుంచి ఎడమ వైపునకు సొరంగం

మిగిలిన సొరంగ మార్గంలో నాలుగు ప్రధాన షియర్ జోన్లను గుర్తించారు. వాటిని దృష్టిలో పెట్టుకొని పనులు సాగిస్తున్నారు. మొత్తం 43 కిలోమీటర్లకు పైగా ఉన్న సొరంగంలో ఇంకా తొమ్మిది కిలోమీటర్లకు పైగా తవ్వాల్సి ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరి 17వ తేదీన పనులు పునః ప్రారంభం అయ్యాయి. ప్రస్తుతం రెండు వైపుల నుంచి పనులు జరుగుతున్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు 86 మీటర్లకు పైగా తవ్వకం జరిగింది. ఒకవైపు ఎనిమిదిన్నర మీటర్లు తవ్వగా, మరోవైపు 77 మీటర్లకు పైగా తవ్వారు. ఇన్ లైట్ వైపు నుంచి ప్రమాదం జరిగిన ప్రాంతాని కంటే కాస్త వెనక్కి వెళ్లి, అక్కడి నుంచి ఎడమ వైపునకు సొరంగం తవ్వుతున్నారు.

### గుర్రపునాడ ఆకారంలో తవ్వకాలు

ఇప్పటి వరకు సొరంగం వృత్తాకారంలో పది మీటర్లతో తవ్వగా, ఇప్పుడు గుర్రపునాడ ఆకారంలో తొమ్మిది మీటర్ల మేర తవ్వుతున్నారు. దాంతో నీరు తీసుకునే సామర్థ్యంలో ఎలాంటి మార్పు ఉండదని అంటున్నారు. పనులను మరింత వేగవంతం చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఆ మేరకు గుత్తాదారుపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. అటు విదేశాల నుంచి మరో 3, 4 పరికరాలు రావాల్సి ఉందని, వాటిని వీలైనంత త్వరగా తెప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

### త్వరలో రేవంత్ రెడ్డి సమీక్ష

రోజుకు పది నుంచి 14 మీటర్ల వరకు సొరంగం తవ్వకం జరిగేలా చూడాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అందుకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని భావిస్తున్నారు. ఎస్?ఎల్?బీసీ పనుల పురోగతిపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్?కుమార్? రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ, అవసరమైన ఆదేశాలు ఇస్తున్నారు. ప్రాజెక్టు పనుల కోసం ప్రత్యేక పర్యవేక్షక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకటి, రెండు రోజుల్లో ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించి, కొన్ని నిర్ణయాలు తీసుకుంటారని అంటున్నారు. ఈ ఏడాది బడ్జెట్?లో ప్రాజెక్టుకు రూ.800 కోట్లు కేటాయించారు. 2028 జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది.

# క్యాతనపల్లి బీఆర్ఎస్, సీపీఐ కూటమి కైవసం

- ఛైర్‌పర్సన్‌గా సంధ్యారాణి, వైస్ ఛైర్మన్‌గా మిట్టపల్లి సరిత



**టీ మీడియా, ఏప్రిల్ 4,క్యాతనపల్లి :**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని బీఆర్?ఎస్? - సీపిఐ కూటమి దక్కించుకుంది. 51 రోజుల ఉత్కంఠకు తెరదించుతూ ఛైర్‌పర్సన్‌గా బీఆర్?ఎస్? - 17వ వార్డు అభ్యర్థి గొడిసెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. 22వ వార్డు సీపిఐ అభ్యర్థి మిట్టపల్లి సరితను వైస్ ఛైర్మన్ పదవి వరించింది. క్యాతనపల్లిలో మొత్తం 22 స్థానాలకు గానూ 14 స్థానాలలో బీఆర్?ఎస్? - సీపిఐ సభ్యులు గెలిచారు. ఏడింటిని కాంగ్రెస్ గెలుచుకుంది. ఇప్పటికే 2 సార్లు వాయిదా పడ్డ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికకు హైకోర్టు ఆదేశాలతో అధికారులు ఇవాళ ఏర్పాట్లు చేశారు. డీసీపీ భాస్కర్ ఆధ్వర్యంలో నలుగురు ఏసీపీలు, ఇద్దరు సీఐలు, 27 మంది ఎస్?ఐలతో పాటు మొత్తం 650 మంది పోలీసులతో బందోబస్తు చేపట్టారు.

**గతంలో ఎందుకు వాయిదా పడిదంటే..?**

క్యాతనపల్లి పురపాలక ఎన్నిక గతంలో రెండు సార్లు వాయిదా పడింది. కోరం సరిపడా సభ్యులు లేనందున పిబ్రవరి 17న ఛైర్మన్? ఎన్నిక వాయిదా పడగా కాంగ్రెస్?, బీఆర్?ఎస్? శ్రేణుల మధ్య ఘర్షణతో ఎన్నిక ప్రక్రియ పూర్తి కాలేదు. ఎన్నిక సమయంలో రెండు పార్టీల సభ్యులు పరస్పరం కుర్చీలు విసురుకోవటం మహిళా అభ్యర్థులని తోసేయటంతో సమావేశంలో గందరగోళం ఏర్పడింది. దీంతో సరిగ్గా పాలకవర్గం ఎన్నిక జరిగిపోతుందనుకునే క్రమంలో బీఆర్?ఎస్? సభ్యులు తమపై దౌర్జన్యం చేశారని ఆరోపిస్తూ మంత్రి వివేక్?, ఎంపీ వంశీకృష్ణ సహ కాంగ్రెస్? సభ్యులంతా బయటికి వెళ్లిపోయారు. దీంతో ఉన్నతాధికారులు సూచనలకు మేరకు ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.మంత్రి కాన్వాయ్‌పై రాళ్ల దాడి : ఆ రోజు ఉదయం బీఆర్?ఎస్?, సీపీఐ సభ్యులతో కలిసి మున్సిపల్? కార్యాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించిన బీఆర్?ఎస్? ఎమ్మెల్యే కొవ్వ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్?లను పోలీసులు క్యాతనపల్లి ఫ్లైఓవర్? వద్ద అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆ అభ్యర్థులను మున్సిపల్? కార్యాలయానికి ఎస్కార్ట్? చేసి తీసుకెళ్లారు. వీరితో పాటు పార్టీ కార్యకర్తలు అక్కడే ఉన్న మంత్రి వివేక్?, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కాన్వాయ్? అటువైపుగా వెళు ౣండగా ఇరు వర్గాలకు చెందిన కార్యకర్తలు ఒకరిపై ఒకరు పోటీ నినాదాలు చేశారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు మంత్రి కాన్యాయ్?పై రాళ్లు విసిరారు. ఈ దాడిలో ఓ పోలీస్? కానిస్టేబుల్?, ఇద్దరు కాంగ్రెస్? నాయకులకు తీవ్ర గాయలయ్యాయి. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. దీంతో పదేళ్లపాటు ప్రజా ప్రతినిధిగా పనిచేసిన సుమన్? ఈ ఎన్నికల్లో తాను ఓడిపోయానన్న కక్షతో ఇలాంటి దాడులు చేస్తున్నారని మంత్రి వివేక్? వెంకటస్వామి ఆరోపించారు.

**మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ విమర్శనలు**

క్యాతనపల్లి మున్సిపాలిటీలో పాలకవర్గం ఎన్నిక ప్రక్రియ దుశ్శాసన సర్వాన్ని తలపించిందని మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్? విమర్శించారు. ఛైర్మన్? ఎన్నికల్? కాంగ్రెస్? పార్టీకి చెందిన కౌన్సిలర్లు మద్యం సేవించి బీఆర్?ఎస్?, సీపీఐ కౌన్సిలర్లతో అసభ్యకరంగా ప్రవర్తించారని ఆరోపణలు చేశారు. తమకు స్పష్టమైన మేజార్టీ ఉన్నా మంత్రి వివేక్? వెంకటస్వామి ఎన్నిక జరగకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. క్యాతనపల్లిలో మంత్రి వివేక్? వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణలపై దాడిని మహనాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఖండించారు. ఆ దాడిని నిరసిస్తూ హైదరాబాద్? ట్యాంక్? బండ్? వద్దనున్న అంబేద్కర్? విగ్రహం ముందు ఆందోళన చేపట్టారు. ఈ ఘటన తర్వాత తిరిగి మళ్లీ మూడోసారి ఎన్నిక నిర్వహించడంతో ఇవాళ్టితో మున్సిపల్? ఛైర్మన్? పీఠాన్ని బీఆర్?ఎస్? - సీపీఐ కూటమి దక్కించుకుంది. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నికపై అధికారిక ప్రకటన సమయంలో క్యాతనపల్లి ఛైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు.




# ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్ఎంసీ కొరడా

- ఒకేరోజు 798 దుకాణాల తొలగింపు




**టి మీడియా,ఏప్రిల్ 4, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్ఎంసీ కొరడా ఝులిపించింది. 6 జోన్లలో ఫుట్‌పాత్‌ను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు, షెడ్లను తొలగించింది. జీహెచ్?ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ఆక్రమణల తొలగింపును చేపట్టారు. ట్రాఫిక్ సమస్యలు, వాహనదారుల ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకొని కూల్చివేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాలతో స్థానిక ట్రాఫిక్ పోలీసుల సహకారంతో క్షేత్ర స్థాయి సిబ్బంది ఆక్రమణలను తొలగించింది.

**కమిషనర్ ఆర్వీ కర్ణన్ పర్యవేక్షణ**
హైదరాబాద్ నగరంలో ఫుట్ పాత్ ఆక్రమణలపై జీహెచ్ఎంసీ బుల్డోజర్లతో విరుచుకుపడింది. ఆరు జోన్లలోని ప్రధాన వీధుల్లో ఫుత్ పాత్?లను ఆక్రమించి నిర్మించిన షెడ్లను, దుకాణాలను నేలమట్టం చేసింది. శంషాబాద్ సర్కిల్-18లో రాళ్లగూడ రోడ్ నుంచి బస్టాండ్ వరకు, ఛార్మినార్ జోన్ లోని లాడ్ బజార్ నుంచి పురానాపూల్ రోడ్, రికబ్ గంజి రోడ్డు వరకు ఆక్రమణలు తొలగించారు. రాజేంద్రనగర్ సర్కిల్‌లోని పిల్లర్ నెంబర్ 252 నుంచి 116 వరకు ఇరువైపుల ఉన్న దుకాణ సముదాయాలను తొలగించారు. రాజేంద్రనగర్ జోన్‌లోని అత్తాపూర్‌తో పాటు గోల్కొండ జోన్‌లో గోషామహల్ సర్కిల్?లో జంబాగ్ హనుమాన్ దేవాలయం నుంచి ఎంజే మార్కెట్ వరకు ఆక్రమణలు నేలమట్టం చేశారు. సిద్దంబర్ బజార్, అఫ్జల్ గంజ్‌లో రహదారిని ఆక్రమించిన చిరు వ్యాపారుల షెడ్లను కూల్చివేశారు. అధికారులతో కలిసి కమిషనర్ ఆర్వీ కర్ణన్ క్షేత్రస్థాయిలో తిరుగుతూ పరిస్థితిని సమీక్షించారు.

**దుకాణాల్లో సామగ్రి దెబ్బతిన్నాయి**
రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఆరాంఘర్ వద్ద ఫుట్ పాత్?పై ఏర్పాటు చేసిన చిరు వ్యాపారుల దుకాణాలను అధికారులు తొలగించారు. ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తతో పోలీసుల బందోబస్తు నడుమ తొలగింపు చర్యలు చేపట్టారు. ఖైరతాబాద్ జోన్‌లోని యూసఫ్ గూడ సర్కిల్‌లో రహదారికి ఇరువైపుల దుకాణాలు పూర్తిగా నేలమట్టం చేశారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీలో జీహెచ్ఎంసీ సిబ్బందితో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దుకాణాలు, తాత్కాలిక షెడ్లు, వాహనాల పార్కింగ్‌లను తొలగించారు. దుకాణాల్లో సామగ్రి దెబ్బతిన్నాయని చిరు వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను రోడ్డున పడేయడం అన్యాయం : ఆక్రమణల కూల్చివేతలో భాగంగా జాంబాగ్, ఎంజే మార్కెట్, అఫ్జల్‌గంజ్?లలో రహదారికి ఇరువైపుల ఫుట్‌పాత్‌పై ఉన్న పండ్ల దుకాణాలు, జ్యూస్ బండ్లు ఇతర చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించారు. సికింద్రాబాద్ జోన్‌లోని మెట్టుగూడ సర్కిల్‌లో ఆక్రమణల తొలగింపు ఉద్రిక్తతకు దారితీసింది. సమాచారం లేకుండా కూల్చివేతలు చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు చిరు వ్యాపారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పొట్టకూటి కోసం చిరు వ్యాపారాలు చేస్తున్న తమపై అధికారులు ప్రతాపం చూపించడాన్ని నిరసిస్తూ వ్యాపారులు ఆందోళన చేపట్టారు. తమను రోడ్డున పడేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. మోండా మార్కెట్ పోలీస్‌స్టేషన్‌లోకి చిరు వ్యాపారులు దూసుకెళ్లారు. చిరు వ్యాపారులను సముదాయించిన పోలీసులు వారిని వెనక్కి పంపారు.



## 1800 కోట్లు దోచుకోవడానికి రిజర్వాయర్ నిర్మాణం

- అఖిలపక్ష శిబిరాన్ని సందర్శించనున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**టీ మీడియా, ఏప్రిల్ 4, వనపర్తి బ్యూరో :**
గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ వ్యతిరేఖ అఖిలపక్ష శిబిరాన్ని సందర్శించనున్న మాజీ మంత్రి తన్నీరు.హరీష్ రావు. 1800కోట్ల రూపాయలు దోచుకోవడానికి కాంగ్రెస్ నాయకుల ప్రణాళిక.ఎమ్మెల్యే కప్పదాటుడు డ్రామాలు ఆపి,గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై స్పష్టత ఇవ్వాలి. గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ వ్యతిరేఖ అఖిలపక్ష పోరాట సమితి నాయకులు శనివారం పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పోరాట సమితి నాయకులు దొడ్ల. రాములు, మహమూద్ మాట్లాడుతూ.. ఎదుల రిజర్వాయర్ ఓ.టి(తూము) ద్వారా సాగు నీళ్లు అందించడానికి అవకాశం ఉన్నా 1800కోట్ల రూపాయల ప్రతిపాదనలతో కమిషన్లు దండుకోవడానికి ఎం.ఎల్.ఎ అండ్ కో ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం ద్వారా అనేక గ్రామాలు ముంపుకు గురికావడం కాక దాదాపు 1352ఎకరాలు సాగు భూమి పోతుందని వాపోయారు. 97రోజులుగా అఖిలపక్షం ఆధ్వర్యములో రైతులు,ప్రజలు దీక్షలు చేస్తున్న ఎమ్మెల్యే కానీ అధికారులు కానీ స్పందించకపోవడం వెనుక ప్రభుత్వ పెద్దల ఒత్తిడే కారణం అని ఆరోపించారు.

ప్రజల అభిప్రాయాలు నిమిత్తం లేకుండా రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదనలు చేపట్టడం దారుణమని వెంటనే ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, బి.బాలరాజు, తిరుపతయ్య, మాజీ సర్పంచులు రమేష్, సునీల్, శివరామ్ రెడ్డి, సేనాపతి, కురుమతి రెడ్డి, తెప్ప.సురేష్, విజయ్ మోహన్, కృపాకర్ రెడ్డి, నిరంజన్, ప్రవీణ్ రెడ్డి, రామచంద్రయ్య, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, ఏప్రిల్ 4, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో ఉన్న బీసీ బాలికల కళాశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులు అవునని సమాధానం ఇవ్వడంతో ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని సూచించారు. అనంతరం విద్యార్థులు కాంపౌండ్ వాల్ లేకపోవడం సహా, పావురాలతో హాస్టల్ భవనంలో ఇబ్బందులు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ విద్యార్థులు అడిగిన సమస్యలపై ఫైల్ పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. హాస్టల్లో కిచెన్ ను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని వార్డెన్ కు సూచించారు. విద్యార్థులకు భోజనం వండేందుకు కావాల్సిన గ్యాస్ సిలిండర్ సౌకర్యం ఉందా అని ఆరా తీశారు.మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆంజనేయులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇబ్రహీంపట్నంను దక్కించుకున్న బీఆర్ఎస్

- ఖానాపూర్ ఎన్నిక వాయిదా



**టీ మీడియా, ఏప్రిల్ 4, రంగారెడ్డి :**
ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠకు తెరపడింది. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ పార్టీ దక్కించుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డిని ఎన్నుకున్నారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామల ఎన్నికయ్యారు. ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా : మరోవైపు ఖానాపూర్ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో ఛైర్మన్ ఎన్నిక గందరగోళం మధ్య వాయిదా పడింది.ముందుగా ఛైర్‌పర్సన్ ఎన్నిక వేళ అధికారులు బీజేపీ అభ్యర్థి మౌనిక పేరు ప్రతిపాదించారు. మౌనికకు మద్దతుగా ఎనిమిది మంది కౌన్సిలర్లు చేతులెత్తారు. ఎన్నిక తీరుపై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందుగా బీజేపీ అభ్యర్థి పేరు ఎలా ప్రతిపాదిస్తారంటూ ఆందోళన చేశారు. అధికారులతో వెడ్మ బొజ్జు వాగ్వాదానికి దిగారు. గందరగోళం మధ్య ఛైర్మన్ ఎన్నికను అధికారులు వాయిదా వేశారు. ఎప్పుడు నిర్వహించాలనే దానిపై సందిగ్ధత నెలకొంది. సమావేశం నుంచి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు బయటకు వెళ్లిపోయారు. మున్సిపల్ కార్యాలయం ముందు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేశారు. వెడ్మ బొజ్జుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ అభ్యర్థికి మెజారిటీ ఉన్నా ఛైర్మన్‌గా ప్రకటించలేదని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేశారు.

ఖానాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డుల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు కౌన్సిలర్లు గెలుపొందగా స్వతంత్రంగా గెలిచిన మూడోవార్డు కౌన్సిలర్ కాంగ్రెస్?లో చేరడం, ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో ఓటుతో ఆ పార్టీ బలం ఐదుకు చేరింది. బీఆర్?ఎస్?కు నలుగురు కౌన్సిలర్లు, బీజేపీకి నలుగురు కౌన్సిలర్లు ఉండటంతో ఖానాపూర్?లో హంగ్ ఏర్పడి ఉమ్మడి జిల్లాలోనే ఖానాపూర్ రాజకీయం ఆసక్తికరంగా మారిన సంగతి తెలిసిందే. బీజేపీ, బీఆర్?ఎస్? కలిసి అధికారం చేజిక్కించుకోవాలని చూస్తుంటే, ఛైర్మన్ పదవి చేజారకుండా అధికార పార్టీ ఎత్తుగడలు వేస్తోందని సమాచారం.

**క్యాతనపల్లిలో కారు జోరు**
మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. క్యాతనపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు.

## కరెంటు స్తంభాన్ని ఢీకొని నుజ్జునుజ్జయిన కారు

- సింగరేణి కార్మికుడు మృతి



**టీ మీడియా, ఏప్రిల్ 4, గోదావరిఖని:**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సింగరేణి కార్మికులు ప్రయాణిస్తున్న ఓ కారు అతివేగంతో వచ్చి రాజేశ్ థియేటర్ వద్ద ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. దీంతో కారులోనే వారంతా ఇరుక్కుపోయారు. ఇది గమనించిన స్థానికులు.. కారులోని వారిని బయటకు తీశారు. అనంతరం అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగినట్లుగా అనుమానిస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో శ్రీమంతాలు



**టీ మీడియా, ఏప్రిల్ 4, ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలోని అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చెర్మన్ నల్గొండ శ్రీనివాసులు, ఆయా వార్డు కౌన్సిలర్లు హాజరై ఈ కార్యక్రమం ను ఉద్దేశించి చెర్మన్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో జరిగే అన్నప్రాసన శ్రీమంతాలు పోషకహర వారోత్సవాలు అనే కార్యమాలు బాగున్నాయి అని హర్షం వ్యక్తం చేసారు. అనంతరం వైస్ చెర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో చాలా అంగన్వాడీ కేంద్రాలు రెంట్ బల్డింగ్ లలో నడుతున్నారు. అట్టి భవనం ను సొంత భావనలో కి మార్చడనికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఐ సి డి ఎస్ సూపర్ వైసర్ శ్రీలత ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్స్ అంగన్వాడీ టీచర్స్ వసంత ఏఎన్ఎం, ఆశలు సంధ్యారాణి, రాణి, విజయలక్ష్మి, మాధవి, రఫీకా, హసీనా, కజియా, స్వర్ణలత పార్గోన్నారు.

## పోలీస్ మామలు పేరుతో వాట్సాప్ గ్రూప్

- ఎస్పై ఇచ్చిన ట్విస్ట్‌తో మారిన సీన్!



**టీ మీడియా, ఏప్రిల్ 4,గోదావరిఖని :**
పట్టణంలో ఎక్కడ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్న?నారు? ఎక్కడ వాహనాలను ఆపి తనిఖీలు చేస్తున్నారనే విషయాన్ని గ్రూప్ సభ్యులు అందులో ఎప్పటికప్పుడు పంచుకుంటున్నారు. దీనిద్వారా వాహనాల తనిఖీల నుంచి తప్పించుకుంటున్నారు. ఈ వాట్సాప్ గ్రూప్ గురించి తాజాగా పోలీసులు గుర్తించారు. అంతేకాదు ఆ గ్రూప్‌లో 1024 సభ్యులు ఉన్నారు. దీంతో ఆ గ్రూప్ గురించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ఎస్పై స్వయంగా ఆ గ్రూపులో జాయిన్ అయ్యారు.పోలీస్ మామలు గ్రూపులో ఎస్పై జాయిన్ అయ్యాడనే విషయం తెలియగానే.. ఆ గ్రూప్‌లోని సభ్యులు ఒక్కొక్కరుగా గ్రూప్‌ను వీడటం మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలోనే స్పందించిన ఎస్పై ఒక వీడియో తీసి అదే వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేశారు. 'మీ ఫోన్ నంబర్లు అన్నీ సేవ్ చేసుకున్నా. త్వరలోనే మీ అందరికీ కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తా' అంటూ ఒక వీడియోను వాట్సాప్ గ్రూప్‌లో పెట్టారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

## అరెస్టు అప్రజాస్వామికం

- మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప



**టీ మీడియా ఏప్రిల్ 4, టేక్మాల్ ప్రతినిధి:**
బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని, నిరసన తెలిపే హక్కును కాలరాయడమేనని టేక్మల్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప తీవ్రంగా ఖండించారు.బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని సిఐడి విచారణ నిమిత్తం నేడు హైదరాబాద్‌కు పిలిచిన నేపథ్యంలో, పార్టీ శ్రేణులు అక్కడికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. శనివారం తెల్లవారుజామునే టేక్మల్ పోలీసులు సంఘయ్య, శ్రీనివాస్ తదితరులు బిఆర్ఎస్ నాయకుల ఇళ్లపై దాడులు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్పతో పాటు, జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్, మండల నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో భక్తుల వీరప్ప మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.వెళ్లకుండా మాపై ఆంక్షలు విధించి, తెల్లవారుజామునే అరెస్టులు చేయడం

## మత సామరస్యానికి ప్రతీక 'న్యూ లక్ష్మీపురం'

- సర్పంచ్ సలీం ఖాసీం బాబుకు ఘన సన్మానం చేసిన అఖిల్ దాస్



**టీ మీడియా, ఏప్రిల్ 4, ముదిగొండ**
కులం, మతం కంటే మానవత్వం మిన్న అని చాటుతూ, హిందూ-ముస్లిం ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన న్యూ లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం బాబుని సామాజిక సేవ మరియు సాంస్కృతిక కార్యకర్త మాణిక్యం అఖిల్ దాస్ పూల బొకే అందజేసి శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు.

**రామాలయ అభివృద్ధికి భారీ విరాళం**
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటిస్తూనే, సర్పంచ్ సలీమా ఖాసీం బాబు తన ఉదారతను చాటుకున్నారు. గ్రామంలోని శ్రీ రామాలయ అభివృద్ధి కోసం సుమారు రూ. 5 లక్షల వ్యయంతో రంగులు వేయించి, ఆలయానికి కొత్త శోభను తీసుకువచ్చారు. అంతేకాకుండా, శ్రీరామనవమి పర్వదినాన సలీమా ఖాసీం బాబు తన ధర్మపత్నితో కలిసి స్వయంగా దగ్గరు ఒడి సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని జరిపించడం విశేషం.

**ఆదర్శప్రాయమైన నాయకత్వం: అఖిల్ దాస్**
ఈ సందర్భంగా సర్పంచ్‌ను సన్మానించిన మాణిక్యం అఖిల్ దాస్ మాట్లాడుతూ.. "సమాజంలో మతాల పేరుతో విభజన చూస్తున్న నేటి కాలంలో, సలీమా ఖాసీం బాబు ఒక దారిదీపంలా నిలిచారు. రంజాన్ మాసంలో ఉండి కూడా రామాలయ అభివృద్ధికి పాటుపడటం, కళ్యాణం జరిపించడం ఆయనలోని విశాల హృదయానికి నిదర్శనం. ఇలాంటి నాయకులు ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుంది" అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మహ్మద్ నజీర్, కన్నోజు ఉపేంద్రా చారీ, కామిశెట్టి సతీష్, గ్రామ పెద్దలు అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## తై బజార్ గుతేదారుగా చారకొండ బాబు

**టీ మీడియా, ఏప్రిల్ 4, చిన్నంబావి:**
చిన్నంబావి మండల పరిధిలోని చిన్నంబావి మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం తాయాబజారు వేలంపాట నిర్వహించడం జరుగుతుంది. తేదీ 2026 - 27 సంవత్సరానికి తైబజార్ వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాట ఏప్రిల్ 2026 సంవత్సరం నుంచి మార్చి 2027 సంవత్సరం వరకు ఈ వేలంపాటదారు చారకొండ బాబు తాయాబజారు నిర్వహణ కొనసాగును. ఈ సందర్భంగా చిన్నంబావి మండల పరిధిలోని చిరు వ్యాపారస్తులు ప్రభుత్వ స్థలాలలో వ్యాపారం నిర్వహించే ప్రతి ఒక్క వ్యాపారస్తులు తయ బజారు వేలం రుసుము చెల్లించాలని. ఈ వేలం పాట గుత్తేదారు చారకొండ బాబు 2026--27 సంవత్సరానికి చిరు వ్యాపారస్తులు థాయ్ బజార్ వేలం పాటకు సహకరించి గ్రామ అభివృద్ధికి సహాయపడడాలని కోరడం జరిగింది.

## సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేయాలి

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్




**టీ మీడియా, ఏప్రిల్ 4, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో బాల్క సుమన్ నివాసంలో శనివారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి గంగుల కమలాకర్,మాజీ ఎమ్మెల్యే కోవలక్ష్మి,సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలవేని శంకర్, వాసిరెడ్డి సీతారామయ్య లు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా అధికార దర్పం చూపించి దుర్మార్గంగా మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేసి మా పైన కేసులు పెట్టి ఎన్నికను వాయిదా వేశారని అన్నారు.బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మేము ఎన్నడూ కూడా కాంగ్రెస్ నాయకులను జైలుకు పంపలేదని చెప్పారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నిక రాబోయే బి ఆర్ఎస్ పార్టీ విజయానికి తొలిమెట్టుగా భావిస్తున్నామన్నారు.గెలిచిన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లందరికీ హృదయపూర్వక అభినందనలను తెలియజేస్తూ వాళ్లను శాలువాలతో సత్కరించడం జరిగింది.ప్రతి ఒక్కరూ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.బిఆర్ఎస్, సీపీఐ పొత్తు ఎప్పటికీ ఇలాగే ఉంటుందని చెప్పారు. అధికార పార్టీ గెలిచిన చైర్మన్ ,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు చేయబోయే అభివృద్ధిని అడ్డుకుంటే కచ్చితంగా మేము కోర్టును ఆశ్రయిస్తామన్నారు.గత ప్రభుత్వ హయాంలో పెండింగ్లో ఉన్న 2800 మంది ఇండ్ల పట్టాలను ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రం ప్రారంభించిన స్పోర్ట్స్ చైర్మన్



**టీ మీడియా, ఏప్రిల్ 4 ,పెబ్బేరు:**
శనివారం పెబ్బేరు పట్టణంలో వేసవి కాలం ఎండలు తీవ్రమవడంతో అంబలి కేంద్రంను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనా రెడ్డి ప్రారంభించారు వేసవిలో ఎక్కువ గా ఇలాంటి కేంద్రాలను ప్రారంభించాలని పుర ప్రజలు దాహార్తిని తీర్చాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్రా ఎల్లరెడ్డి కౌన్సిలర్ దాసరి జమ్ములమ్మ తాటి కొండ క్రిష్ణ మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా వినియోగించుకోవాలి

- జిల్లా కార్యవర్గ సభ్యులతో ప్రత్యేక సమీక్ష



**టీ మీడియా, ఏప్రిల్ 4, వనపర్తి బ్యూరో :**
గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేసిన జిల్లా కార్యవర్గానికి, ప్రస్తుతం కొనసాగుతున్న కాంగ్రెస్ జిల్లా కార్యవర్గానికి మార్పు ఉండాలని, అందరూ ఐక్యతగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ ఏ పని చేసినా నిబద్ధతగా, బాధ్యతా యుతంగా నడుచుకొని ఏకాగ్రతతో పని చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సంస్థాగత బలోపేతానికి పెద్దపీఠ వేసేందుకు ప్రక్షాళన చేయాల్సిన ఆవశ్యకత ఉందన్న ఆలోచనతో అధిష్టానం భావిస్తుందని అన్నారు.గత నెలలో జిల్లా పూర్తిస్థాయి కమిటీని నియమిస్తూ ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా జిల్లాలో పలు మండలాలకు సంబంధించి ఇన్చార్యులను నియమించడం జరిగిందని వారు క్షేత్రస్థాయిలో చేస్తున్న పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో మండల కమిటీలను, పట్టణ కమిటీలను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అలాగే త్వరలో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ నియమించబోతున్నట్లు ప్రకటించారు.జిల్లా కమిటీలో సమర్థవంతంగా పనిచేసిన వారందరికీ సముచిత ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పి. తిరుపతయ్య, సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి,

## చైర్మన్, వైస్ చైర్మన్‌కి మంత్రి వివేక్ శుభాకాంక్షలు



**టీ మీడియా, ఏప్రిల్ 4, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై శనివారం స్పందించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖబడ్దార్ బాల్క సుమన్ చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదు,అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం,సుమన్ వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు లేదు గత ఎన్నికల్లో బట్టలిప్పి కొడతానని వ్యాఖ్యలు చేసినందుకే చెన్నూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.ప్రజాసౌమ్య పద్ధతి లో ఉన్నామనేదానికి నిదర్శనం ఈ క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు.మొదటి నుంచి మేము ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాం.కానీ బాల్క సుమన్ బీఆర్ఎస్ లీడర్లు రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీని బదునాం చేసేందుకు ప్రయత్నించారు.మా కాన్వాయ్ పై దాడి చేశారు.కానీ బిఆర్ఎస్ హయాంలో బెదిరించి ఏకగ్రీవాలు చేసి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్న చరిత్ర బాల్క సుమన్ ది,బెదిరింపులు,రౌడీ రాజకీయాలు మేము చేయలేదు, చేయబోము.అలా చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు.క్యాతన పల్లి మున్సిపాలిటీని,చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మంత్రి అన్నారు.

# తక్కువ ధర, పైగా హైవే పక్కనే

- శ్రీశైలం రహదారి భూములు
- అమ్మేస్తున్న దళారులు



**టీ మీడియా, ఏప్రిల్ 4, కడ్తాల్ :** అభివృద్ధి ముసుగులో అక్రమార్కులు సామాన్యుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని రూ.కోట్ల దోపిడీకి తెరలేపారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శ్రీశైలం జాతీయ రహదారి-765 విస్తరణ కోసం ప్రభుత్వం సేకరించిన భూములే ఇప్పుడు దళారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ప్రభుత్వ రికార్డుల్లోని లోపాలు, అధికారుల నిర్లక్ష్యం పెట్టుబడిగా హైవే పక్కనే తక్కువ ధరకు భూమి ఇప్పిస్తామంటూ అమాయకుల చేత కొనుగోలు చేయిస్తూ వారిని బురిడీ కొట్టిస్తున్నారు. ఇలాంటి ఘటనలు కడ్తాల్?, ఆమనగల్లుల సరిహద్దు ప్రాంతాల్లో సాగుతున్నాయి. ఈ అక్రమ దందాపై ప్రస్తుతం న్యాయ సంబంధ కేసులు దాఖలు చేస్తున్నారు.

### రికార్డుల్లో మ్యుటేషన్ కాలేదు

ఫ్యూచర్? సిటీ రావడంతో దక్షిణం వైపు స్థిరాస్తి రంగం పుంజుకుంది. 2012లో జాతీయ రహదారి విస్తరణ సమయంలో ప్రభుత్వం ఆమనగల్లు, కడ్తాల్? పరిధిలో సుమారు 200 ఎకరాలు పట్టా భూములను సేకరించింది. అదే సమయంలో రైతులకు పరిహారం కూడా అందించారు. నిబంధనల ప్రకారం ఆ రెవెన్యూ రికార్డుల్లో మ్యుటేషన్? చేయాల్సి ఉంది. భూ సేకరణ జరిగిన వెంటనే ఆయా సర్వే నంబర్లు జాతీయ రహదారి కింద చూపించాలి. కానీ అవి ఇప్పటికీ ఇంకా పాత పట్టాదారుల పేరు మీదనే ఉన్నాయి.కడ్తాల్? గ్రామ పరిధిలో సర్వే నంబర్? 894లో ఓ రైతు 16.07 ఎకరాల్లో 36 గుంటలను హైవే కోసం ప్రభుత్వం సేకరించింది. కానీ రికార్డుల్లో మాత్రం మొత్తం అతడి పేరు మీదనే ఉంది. ఆ తర్వాత 2014లో భూమిని మరొకరికి విక్రయించారు. అక్కడ నుంచి చేతులు మారుతూ వచ్చింది. ప్రస్తుతం హైవే పక్కన ఉన్న ఖాళీ భూములను చూపించి అమ్ముతున్నారు.

**మాయమైన రెవెన్యూ రికార్డులు :** ఈ రెండు మండలాల్లోని కార్యాలయాల్లో రెవెన్యూ రికార్డులు మాయమైనట్లు అర్థమవుతుంది. 2014 వరకు ఈ ప్రాంతం మహబూబ్?నగర్? జిల్లాలో ఉండేది. దాదాపు 200 ఎకరాల్లో భూ సేకరణ జరిగితే కేవలం 56 ఎకరాల వివరాలు మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. అవీ రైతుల పేరు మీదనే ఉన్నాయి. ఇప్పటికీ మ్యుటేషన్? కాలేదు. రైతుబంధు అందుతోంది.

మిగిలిన భూమికి సంబంధించిన వివరాలు ఎక్కడని అడిగితే రెవెన్యూ అధికారులు స్పందించడం లేదు. కడ్తాల్? రెవెన్యూ పరిధిలో 44.20 ఎకరాలు, కర్కల్ ?పహాడ్? పరిధిలో 23.25 ఎకరాలు రైతుల పేరు మీదనే పాసు పుస్తకాలు ఉన్నాయి. వీటిని ఆసరాగా చేసుకుని అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. శ్రీశైలం జాతీయ రహదారికి కేటాయించిన సర్వే నంబర్లల్లో ఇంతటి కుంభకోణం జరుగుతోంది.

తెలంగాణలో ఫ్యూచర్ సిటీ ఎ ా ఎ , క ా రాష్ట్రంలో ప్రకటించిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుతో పలు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్‌కు భారీగా డిమాండ్ పెరిగింది. శ్రీశైలం హైవే పక్కన భూములకు డిమాండ్ పెరగడంతో దళారులు ప్రభుత్వ భూములను సైతం విక్రయిస్తు న్నారు. ఈ నేపథ్యంలోనే కడ్తాల్‌లో ప్రైవేటు సంస్థకు చెందిన భూమిని కూడా పత్రాలతో అమ్మకానికి పెట్టినట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో బాధితులు జిల్లా కలెక్టరుకు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా కూడా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ, జాతీయ రహదారి అథారిటీ అధికారులు సమన్వయంతో వ్యవహరించక పోవడం వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారు.



## పంచాయతీ నిధుల గోల్మాల్

- కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు

**టీ మీడియాఏప్రిల్ 4, టేక్మాల్ ప్రతినిధి:**
మెదక్ జిల్లా టేక్మాల్ మండలం తంపులూర్ గ్రామ పంచాయతీలో ఆర్థిక అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ గ్రామస్తులు శనివారం మెదక్ జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి టి ఎల్ పి ఓ సురేష్ బాబుకు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులను నిబంధనలకు విరుద్ధంగా దుర్వినియోగం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**గ్రామ సభలో బయటపడ్డ వ్యవహారం**
ఈ నెల 2వ తేదీన తంపులూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ ఈ వివాదానికి వేదికైంది. గ్రామ పంచాయతీకి వస్తున్న నిధులు, జరుగుతున్న ఖర్చుల వివరాలను తెలపాలని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శిని కోరారు. అయితే, కార్యదర్శి సరైన సమాధానం చెప్పకపోవడంతో అనుమానం వచ్చిన గ్రామస్తులు నిధులపై ఆరా తీశారు.

**రూ. 9.25 లక్షల నిధులు పక్కదారి?**
గత జనవరి నెల నుండి ఇప్పటివరకు సుమారు రూ. 9,25,000/- (తొమ్మిది లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు) నిధులను సర్పంచ్, ఉప-సర్పంచ్ మరియు గ్రామ కార్యదర్శి ముగ్గురు కలిసి తప్పుడు లెక్కలతో దుర్వినియోగం చేశారని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కార్యదర్శిని ప్రశ్నిస్తే.. "రికార్డులు ప్రజలకు చూపాల్సిన అవసరం లేదు, కేవలం ఆడిట్ అధికారులకే చూపిస్తాను.. ఎవరికి ఫిర్యాదు చేసుకుంటారో చేసుకోండి" అంటూ దురుసుగా సమాధానం ఇచ్చారని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**అస్తవ్యస్తంగా పారిశుధ్యం**

**విచారణకు జిల్లా అధికారుల ఆదేశం**
కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం స్వీకరించిన అధికారులు, ఈ ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రవి బాబు, రాజ బాబు, సయ్యద్ నజీర్, సంగయ్య మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## పాలిటెక్నిక్ కాలేజీలో అలుమ్ని మీట్

**టీ మీడియా ,ఏప్రిల్ 4 ,పెబ్బేరు :**
శనివారం పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాత విద్యార్థుల సమ్మేళనం అలుమ్ని మీట్ ఘనంగా జరిగింది దశాబ్దాల క్రితం ఇక్కడ విద్యనభ్యసించిన విద్యార్థులంతా ఒక్కచోట చేరి తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షులు కొత్తకాపు శివసేన రెడ్డి పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో గడిపిన క్షణాలు జీవితాంతం గుర్తుంటాయని పాత మిత్రులను కలుసుకోవడం ఒక గొప్ప అనుభూతిని ఇస్తుందని పేర్కొన్నారు సాంకేతిక విద్యను అభ్యసించిన పాత విద్యార్థులు ప్రస్తుతం సమాజంలోని వివిధ ఉన్నత పదవుల్లో ఉండటం గర్వకారణమన్నారు క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కళాశాలలో క్రీడా మైదానాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పెబ్బేరు పాలిటెక్నిక్ కళాశాల ఎందరో గొప్ప ఇంజనీర్లను తీర్చిదిద్దిందని కొనియాడారు పాత విద్యార్థులు తమ సొంత కళాశాల అభివృద్ధికి ప్రస్తుత విద్యార్థుల ఉపాధి అవకాశాలకు అండగా నిలవాలని కోరారు పట్టణ ప్రథమ పౌరుడిగా కళాశాల మౌలిక వసతుల కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు కళాశాల ప్రాంగణం పాత విద్యార్థుల సందడితో కోలాహలంగా మారింది చదువు చెప్పిన అప్పటి ప్రిన్సిపాల్ గంధం రంగస్వామి గురువులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్ర వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి కౌన్సిలర్లు పర్వీన్ షకీల్ తాటికొండ కృష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ కారుపాకుల వెంకట్ రాములు మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు దయాకర్ రెడ్డి రంజిత్ కుమార్ రణధీర్ రెడ్డి మాజీ డైరెక్టర్ రాములు కాంగ్రెస్ నాయకులు వివిధ బ్యాచ్‌లకు చెందిన పాత విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తైబజారు ప్రారంభం

**టీ మీడియా ,ఏప్రిల్ 4, టేక్మాల్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా టేక్మాల్ మండలంమేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నూతన తైబజారును గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ శనివారం ప్రారంభించారు. నిఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు డీసీసీ కార్యదర్శి విద్యాసాగర్, మాజీ కోపరేటివ్ డైరెక్టర్ ఆకులపల్లి పాపయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న వార్డు సభ్యులు సదాశివ గౌడ్, ఆగమాన్నోళ్ల భాగ్యలక్ష్మి, భోగం బాలకృష్ణ, సోలాపూర్ రాజు, కుమ్మరి ధనంజయ్య, ఎర్రోళ్ల రమేష్, గుమ్మడి దేవేందర్, చాకలి యాదయ్య.ప్రజా ప్రతినిధులు: ఉప సర్పంచ్ ఇతర వార్డు మెంబర్లు. స్థానిక పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు వ్యాపారులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. నూతన తైబజారు ఏర్పాటు పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ పాలక మండలికి ధన్యవాదాలు తెలిపారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన శివసేనరెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 4, వనపర్తి బ్యూరో :**



ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాగి వేణు పార్టీ కోసం ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. శనివారం డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి రాగి వేణు ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలన్నీ ఆకాంక్షించారు. ఆయన కుమారుడు అక్షయతో మాట్లాడారు. రాగి వేణు పార్టీకి చేసిన సేవలు, జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియాడారు. ఎల్లవేళలా ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందిమల్ల చంద్రమౌళి, పలువురు ఉన్నారు.

## మాజీ మంత్రి పర్యటన విజయవంతం చేద్దాం

**టీ మీడియా, ఏప్రిల్ 4, వనపర్తి బ్యూరో :**



మాజీ మంత్రి తన్నీరు.హరీష్ రావు ఈనెల 9న గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన వ్యతిరేఖ అఖిలపక్ష పోరాట సమితి నాయకులు చేస్తున్న దీక్షలకు సంఘీభావం తెలపడానికి వస్తున్నారని వారి పర్యటన విజయవంతం చేయాలి అని సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.హరీష్ రావు పర్యటన కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశములో గౌరవ నిరంజన్ రెడ్డి, రావుల. చంద్రశేఖర్ రెడ్డితో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర అత్యంత కీలకమైందని ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చి ప్రజలకు అండగా నిలవాలని అన్నారు.9తారీఖు హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలి అని విజ్ఞప్తి చేశారు.కె.సి.ఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషం.గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.



## బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు

**టీ మీడియా, ఏప్రిల్ 4, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణ ప్రభుత్వ ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహం (బి)లో స్వాతంత్ర సమరయోధుడు సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి పసుల సత్యనారాయణ యాదవ్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి బాబుజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీజీ, బీఈడీ, డిగ్రీ, డిప్లమా విద్యార్థులు రాంబాబు, మధు, గోపాల్, అరవింద్, కార్తీక్, జె. సంతోష్, అశోక్ నాయుడు, రాజశేఖర్ చంద్రశేఖర్ తదితరులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని, చక్కటి ప్రణాళికతో సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది లక్ష్మి, రజనీకాంత్, ఎల్లయ్య, మేస్ కమిటీ చైర్మన్ అనిల్ కుమార్ ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండె బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఏప్రిల్ 4, వనపర్తి బ్యూరో :**



హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో గుండె సంబంధిత శాస్త్ర చికిత్స చేయించుకున్న పెద్దమందడి మండలం ముందరితండా గ్రామానికి చెందిన వెంకటేష్ ను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారం పరామర్శించారు. యువకుడైన వెంకటేష్ గుండె సంబంధిత వ్యాధితో మొదటి నుంచే ఇబ్బందులు ఎదుర్కొంటుండేవాడు. ఇటీవల అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యాడు. దానితో కుటుంబ సభ్యులు హైదరాబాదులో ఉన్న అపోలో ఆసుపత్రులు చేర్పించగా వారు రాష్ట్ర చికిత్స నిర్వహించే స్టంట్ ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అపోలో ఆసుపత్రిలో గుండె బాధితుడు వెంకటేష్ ను పరామర్శించారు.ఇబ్బంది లేదని ఏ సమయంలో అయినా తను అందుబాటులో ఉంటారని ఎలాంటి సహాయ సహకరణ అందిస్తానని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య

**టీ మీడియా, ఏప్రిల్ 4, రాజాపూర్:**



ప్రభుత్వం పరులలోని విద్యార్థులకు హెచ్ఎం సయ్యద్ ఇబ్రహీం అన్నారు. శనివారం మండలంలోని మల్లేపల్లి, ఈద్గాన్ పల్లి గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. తమ పిల్లలకు నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తామని తెలిపారు. అనంతరం సోమ్లా తాండ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ తోటలను పరిశీలించారు. తోటలలో వివిధ రకాల కూరగాయల సాగులు చూసి విద్యార్థులను ఎంతగానో అభినందించారు.

## చలివేంద్రం ప్రారంభం

**టి మీడియా,ఏప్రిల్ 4, ఎండపల్లి:**




భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు అభినయ ఫౌండేషన్ అడుగు ముందుకు వేసి. సామాజిక సేవలో తనదైన ముద్ర వేస్తున్న ఈ ఫౌండేషన్ ఎండపల్లి గ్రామం కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రాన్ని శనివారం స్థానిక సర్పంచ్ మారం సునీత జెలందర్ రెడ్డి ప్రారంభించారు.కేవలం పురుషులకే పరిమితం కాకుండా,ఈ చలివేంద్రం నిర్వహణలో మహిళలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావడం విశేషం. మహిళా శక్తిని చాటిచెప్పేలా,వారిని సామాజిక సేవలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతోనే ఈ వినూత్న ప్రయత్నం చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

ఈ సందర్భంగా అభినయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గాజుల వివేక్ మాట్లాడుతూ.. "మా ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం సమాజంలో మహిళలకు సముచిత స్థానం కల్పించడమే.వేసవి ముగిసే వరకు ఈ ఉచిత తాగునీటి సదుపాయం అందుబాటులో ఉంటుంది.అని అన్నారు.కార్యక్రమం ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు,స్థానిక గ్రామ ప్రజలు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిర్మాణ సామగ్రిని రక్షించే బాధ్యత లేదా

## కాంట్రాక్ట్ సంస్థల తీరుపై చంద్రబాబు

**టీ మీడియా, ఏప్రిల్ 4, అమరావతి:**
రాజధాని నిర్మాణ పనులను నిర్దేశిత లక్ష్యాల ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నిర్ణయించిన గడువులో పనులు పూర్తి చేసి ప్రధానితో ప్రారంభోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. పనుల వేగాన్ని పెంచి పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రాజధాని నిర్మాణాన్ని సాధారణ కాంట్రాక్ట్ పనిగా కాకుండా చారిత్రక బాధ్యతగా భావించాలని సూచించారు. పనుల్లో జాప్యం చేస్తున్న సంస్థల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.రాజధాని నిర్మాణంలో పాల్గొంటున్న కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణతో కలిసి ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాల నేపథ్యంలో నిర్మాణ సంస్థల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిర్మాణ సామాగ్రి భద్రత బాధ్యత కాంట్రాక్టర్లదేనని స్పష్టం చేశారు. వాటికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్టు సంస్థలకు లేదా? అని ప్రశ్నించారు. ఈ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని మండిపడ్డారు. ఘటనల తర్వాత తగిన స్పందన లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని వర్గాలు రాజకీయ ప్రయోజనాల కోసం విషయాలను వక్రీకరిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమన్నారు. ఏదైనా అనూహ్య ఘటన చోటు చేసుకుంటే వెంటనే సమాచారం అందించాలని ఆదేశించారు.

గ్రీన్ ఛానల్ ద్వారా గ్రావెల్ సరఫరా

సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలని, లేదంటే ప్రభావం ప్రభుత్వంపై పడుతుందని హెచ్చరించారు. ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలో గ్రావెల్ సరఫరా సమస్యపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ గ్రీన్ ఛానల్ ద్వారా సరఫరా జరగాలని ఆదేశించారు. ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేయాలని



ఆదేశించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనులకు అవసరమైన కార్మికుల కొరతపై కాంట్రాక్టర్లు సీఎం చంద్రబాబుకు వివరించారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల కారణంగా కార్మికులు వెళ్లిపోయారని తెలిపారు. స్థానికంగా లభ్యమయ్యే నైపుణ్య కార్మికులను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పనుల్లో ఉపయోగిస్తున్న యంత్రాలపై కూడా సమీక్ష నిర్వహించారు. అవసరమైన 5,580 యంత్రాల్లో ప్రస్తుతం 3,767 మాత్రమే అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. అదనంగా హాట్ మిక్స్, వెట్ మిక్స్, ఆర్ఎంసీ యంత్రాలు వినియోగంలో ఉన్నాయని వివరించారు.

రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేదు

వారం, నెల వారీ లక్ష్యాలతో పనులు కొనసాగించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం వారానికి రూ. 941 కోట్ల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే కీలక పనులు ముగించాలన్నారు. ఒకేసారి ఎక్కువ ప్రాజెక్టులు చేపడుతున్న సంస్థలు మరింత దృష్టి సారించాలని సూచించారు. రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు.రాజధానిలో మొత్తం రూ. 57,821 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, అందులో రూ. 50,943 కోట్ల పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌలిక సదుపాయాలు, అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ప్రధాన భవనాల నిర్మాణ పురోగతిపై సమీక్ష జరిగింది. ప్రస్తుతం సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పనుల్లో నిమగ్నమై ఉన్నారని వెల్లడించారు. ప్రతి సంస్థ పనితీరును విడివిడిగా పరిశీలిస్తూ లక్ష్య సాధనపై చర్చించారు.రాజధాని నిర్మాణం అరుదైన అవకాశం అని గుర్తుచేస్తూ, అమరావతిని భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. నాణ్యతతో పాటు ఖర్చు నియంత్రణ చర్యలు తీసుకోవాలని, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు. కొత్త ఆలోచనలు ఉంటే ప్రభుత్వంతో పంచుకోవాలని ఆహ్వానించారు. పనుల వేగం పెంచేందుకు అదనపు మానవ వనరులను వినియోగించుకోవాలని సూచించారు. అన్ని నిర్మాణాలు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో సీఆర్డీఏ, ఏడీసీ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.